
# తొలిసాక్షి
DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి

నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.tolisakshi.com | శుక్రవారం 23, జనవరి 2026 | సంపుటి :1 సంచిక : 103 | పేజీలు : 4 , వెల.2.00

2 లో..

## గ్రీన్‌ల్యాండ్‌పై యూటర్న్... మిత్రదేశాలపై టారిఫ్‌లను రద్దు చేసిన ట్రంప్


2

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు.

### వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో
# సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్ / దావోస్, (తొలిసాక్షి)

వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గాన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. గురువారం దావోస్‌లో వరల్డ్ ఎనకామిక్ ఫోరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో వీరి కీలక భేటీ జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సు ఏర్పాటును సీఎం రేవంత్ ప్రతిపాదించారు. ఏటా జులైలో నిర్వహించే ఈ ఫాలోఅప్ ఫోరం కార్యక్రమంపై ఇరువురూ చర్చించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ ఎండీకి ముఖ్యమంత్రి వివరించారు. అలాగే.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంపై రోడ్‌మ్యాప్‌ను కూడావీరు ప్రస్తావించారు. తెలంగాణ విజన్?కు భాగస్వామ్యంగా నిలుస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎండీ జెరెమీ జుర్గాన్స్ హామీ ఇచ్చారు. ఇక హైదరాబాద్?లో ప్రభావవంతమైన మానవ వనరులపై ప్రశంసలు జల్లు కురిపించారు జుర్గాన్స్. తెలంగాణ పురోగతిపై డబ్ల్యూఈఎఫ్ ఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. భారత్‌లో తొలి థీమాటిక్ తెలంగాణకు గుర్తింపు వచ్చినట్లు అయింది.




2 లో..

## స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్.. ఇదే ప్రధాని విజన్: గవర్నర్ జిష్ణుదేవ్

ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మఅన్నారు. గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్.

### సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో
# రేవంత్ రెడ్డి

- సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే
- అన్ని వార్డులను గెలవడమే లక్ష్యంగా ముందుకు
- ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న కేటీఆర్

పేజీ 2లో

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలపై వార్డుల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. మెజారిటీ కాదు.. అన్ని వార్డులు గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు.




2

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే, మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి.

### నైని కోల్ బ్లాక్ టెండర్ల రద్దు అంశం..
# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలివే

న్యూఢిల్లీ/హైదరాబాద్,

తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయిం చింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడా నికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయ నుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి మూడు రోజుల సమయం ఇచ్చింది కేంద్రం. మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది.




2

## నైనీ కోల్ మైన్స్ టెండర్ నోటిఫికేషన్ రద్దు

సింగరేణి పాలకమండలికి పలు ప్రశ్నలు సంధించిన కేంద్ర బొగ్గు గనుల శాఖఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) తాజాగా ప్రకటించింది. పాలనా పరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. కెటిఆర్‌కు సిట్ నోటీసులు

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు అధికారులను విచారించిన సిట్.. గురువారం బిఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది. రేపు(శుక్రవారం, జనవరి 23) ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో సిట్ ఆదేశించింది. కాగా, రెండు రోజుల క్రితం ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చిన సిట్.. నిన్న ఆయనను విచారించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన హరీష్ రావును దాదాపు ఐదారు గంటల పాటు సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా తన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని హరీష్ రావుకు సిట్ అధికారులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయనతోపాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు చెప్పారు.



## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు.. తీర్పును వాయిదా వేసిన హైకోర్టు


2


2 లో..

## మేడారం జాతరకు హెలికాప్టర్ సేవలు...

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జాతర సమయంలో వేగంగా గమ్యస్థానం చేరుకునేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.




## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

2



## కమలహాసన్, విజయ్ పార్టీలకు గుర్తులు కేటాయించిన ఎన్నికల సంఘం

# సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో రేవంత్ రెడ్డి

### సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందన్న కేటీఆర్

### అన్ని వార్డులను గెలవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపు

### ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న కేటీఆర్

హైదరాబాద్, , (తొలిసాక్షి)

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలపై వార్డుల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో



ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. మెజారిటీ కాదు.. అన్ని వార్డులు గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. "మన పని మనమే చెప్పుకోవాలి.. వేరే వాళ్లు చెప్పరు" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు లేవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని గుర్తుచేస్తూ, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకో వాలని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ అంశం ప్రజల్లో, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. రేవంత్ పాలనను తుగ్లక్ తరహా పాలనగా అభివర్ణించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలకు భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉందని, బీఆర్ ఎస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పెట్టిందో గడపగడపకు తీసుకెళ్లాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుబంధు, బతుకమ్మ చీరలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, నేతన్నల సమస్యలు అన్నింటినీ ప్రజలకు వివరించాలని సూచించారు. నేతన్నలకు నిజమైన అండగా నిలిచింది బీఆర్?ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను తానే నేరుగా పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్... ప్రజలు ఎప్పుడూ గులాబీ జెండా వైపేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేసి, అభివృద్ధిని చెప్పి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్.. ఇదే ప్రధాని విజన్: గవర్నర్ జిష్ణుదేవ్

హైదరాబాద్, , (తొలిసాక్షి)

ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మఅన్నారు. గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపం చానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారాయన. ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్‌కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ్ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

### జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం

### 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం

### గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్, , (తొలిసాక్షి)

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా–బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

### ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

### మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

### సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

### 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

హైదరాబాద్, , (తొలిసాక్షి)

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్?లో 15 మంది మావోయిస్టులు హతమ య్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయు క్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావో యిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాం తంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తిం పు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## నైనీ కోల్ మైన్స్ టెండర్ నోటిఫికేషన్ రద్దు

### పాలనాపరమైన కారణాల వల్లే నిర్ణయమన్న సింగరేణి

### షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం ప్రారంభం కావాల్సిన బిడ్డింగ్

### సింగరేణి పాలకమండలికి పలు ప్రశ్నలు సంధించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ

హైదరాబాద్, , (తొలిసాక్షి)

ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) తాజాగా ప్రకటించింది. పాలనా పరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నైనీ కోల్ మైన్స్ టెండర్ల విషయంలో ఇటీవల తీవ్ర ఆరోపణలు రావడంతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి టెండర్లు రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం.. ఈరోజు సాయ ంత్రం 5 గంటల నుంచి బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా టెం డర్ రద్దు చేస్తున్నట్లు ఎస్ సీసీఎల్ ప్రకటించింది. మరోవైపు, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సింగరేణి పాలకమండలిని ప్రశ్నించింది. టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నా యని, సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్ నిలదీశారు. టెండర్ల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో చర్చించి మరోసారి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి అధికారులు వివరణ ఇచ్చారు.

## మేడారం జాతరకు హెలికాప్టర్ సేవలు...

మేడారం జాతర భక్తుల కోసం హెలికాప్టర్ సేవలు ప్రారంభం
తెలంగాణ టూరిజం, తుంబి ఎయిర్‌లైన్స్ సంయుక్త నిర్వహణ
హనుమకొండ నుంచి మేడారానికి, జాతరపై ఏరియల్ వ్యూ రైడ్స్
రెండు రకాల సర్వీసులకు వేర్వేరు ధరలు ఖరారు

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజా తరకు వెళ్లే భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జాతర సమయంలో వేగంగా గమ్యస్థానం చేరుకునేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలను అందుబా టులోకి తెచ్చింది. తెలంగాణ పర్యాటక శాఖ, తుంబి ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా అందిస్తున్న ఈ సేవలు ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యాయి. భక్తుల అవసరాలకు అనుగుణంగా రెండు రకాల ప్యాకేజీలను నిర్వాహకులు ప్రకటించారు. మొదటి ప్యాకేజీలో భాగంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుంచి నేరుగా మేడారం వెళ్లి, తిరిగి వచ్చేందుకు అవకాశం కల్పించారు. ఈ రౌండ్ ట్రిప్‌కు ఒక్కో వ్యక్తికి ఛార్జీ రూ. 35,999గా నిర్ణయించారు. అయితే, జనవరి 23లోపు బుక్ చేసుకున్న వారికి రాయితీ అందిస్తుండగా, వారు రూ. 30,999 చెల్లిస్తే సరిపోతుంది. ఇక, రెండో ప్యాకేజీ కింద మేడారం జాతర అందాలను ఆకాశం నుంచి వీక్షించాలనుకునే వారి కోసం 'జాయ్ రైడ్స్' నిర్వహి స్తున్నారు. మేడారం సమీపంలోని పడిగాపూర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి ఈ సర్వీసులు నడుస్తాయి. సుమారు 6 నుంచి 7 నిమిషాల పాటు సాగే ఈ గగన విహారానికి ఒక్కొక్కరికి రూ. 4,800 రుసుముగా వసూలు చేయనున్నారు. ఈ సేవలతో భక్తులు సమయం ఆదా చేసుకోవడంతో పాటు జాతరను విహంగ వీక్షణం చేసే అద్భుత అవకాశం పొందవచ్చు.

## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు.. తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

### తీర్పు కాపీ సిద్ధం కానందున వాయిదా వేసిన ధర్మాసనం

### తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా

### ఇప్పటికే 562 మందికి నియామక పత్రాల జారీ

### నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉంటాయని గతంలోనే స్పష్టీకరణ

హైదరాబాద్, , (తొలిసాక్షి)

తెలంగాణ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును హైకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈరోజు విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్, తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయ వాదులకు తెలియజేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో సింగిల్ బెంచ్ గ్రూప్–1 ఫలితాలను రద్దు చేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అయితే, ఆ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించి, నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ప్రభుత్వం 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది. దీంతో తుది తీర్పు ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

### దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం

### మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా

### హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత

### పుణ్యక్షేత్రాల్లో హోటళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి

హైదరాబాద్, , (తొలిసాక్షి)

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్య మంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు'లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సం సిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానా లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. 'యంగ్ ఇండియా




స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## గ్రీన్‌ల్యాండ్‌పై యూటర్న్... మిత్రదేశాలపై టారిఫ్‌లను రద్దు చేసిన ట్రంప్

### గ్రీన్‌ల్యాండ్ విషయంలో యూరప్ మిత్రదేశాలపై టారిఫ్‌ల బెదిరింపు

### అనూహ్యంగా వెనక్కి తగ్గి సుంకాల నిర్ణయాన్ని రద్దు చేసుకున్న ట్రంప్

### ఆర్కిటిక్ భద్రతపై నాటోతో కీలక ఒప్పందం కుదిరిందని ప్రకటన

### గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమాధికారంపై వెనక్కి తగ్గేది లేదని డెన్మార్క్ స్పష్టీకరణ

గ్రీన్‌ల్యాండ్‌ను తమ దేశంలో విలీనం చేసుకునే విషయంలో తీవ్రంగా ప్రయత్ని ంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా వెనక్కి తగ్గారు. గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలంటూ యూరప్ మిత్రదేశాలను బెదిరించిన ఆయన, ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆర్కిటిక్ భద్రతకు సంబంధించి నాటోతో ఒక 'భవిష్యత్ ఒప్పందానికి మార్గం' సుగమమైందని, ఈ నేపథ్యంలో యూరప్ దేశాలపై విధించాలనుకున్న టారిఫ్?లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో నాటో కూటమిలో తలెత్తిన తీవ్ర సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ... గ్రీన్‌ల్యాండ్ "హక్కు, టైటిల్, యాజమాన్యం" తమకు కావాలని, అయితే దాని కోసం సైనిక బలగాలను ఉపయోగించబోమని స్పష్టం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వల్లే యూరప్ నిలబ డిందని, దశాబ్దాలుగా తాము చేసిన సాయంతో పోలిస్తే గ్రీన్‌ల్యాండ్‌ను అడగట ం చాలా చిన్న విషయమని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మాటలు నాటో కూటమి పునాదులను కదిలించేలా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనాల నుంచి ఎదురవుతున్న ముప్పును ఎదుర్కోవాలంటే ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపమైన గ్రీన్‌ల్యాండ్ తమ నియంత్రణలో ఉండటం అత్యవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రీన్‌ల్యాండ్‌ను అప్పగించని పక్షంలో డెన్మార్క్‌తో పాటు మరో ఏడు మిత్రదేశాలపై వచ్చే నెల నుంచి 10 శాతం, జూన్ నాటికి 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అయితే, డెన్మార్క్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో మొదటి నుంచి గట్టిగా నిలబడింది. అమెరికా భద్రతా పరమైన ఆందోళనలపై చర్చకు సిద్ధమే కానీ, గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ట్రంప్ బెదిరింపులతో గ్రీన్‌ల్యాండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ, ఐదు రోజులకు సరిపడా ఆహారం, నీరు, ఇంధనం వంటి నిత్యావసరాలను నిల్వ చేసుకోవాలని కోరింది. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనతో దుకాణాలకు పరుగులు తీశారు. తాజా పరిణా మాలతో ట్రంప్ టారిఫ్‌ల నిర్ణ యాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆర్కిటిక్ ప్రాంతంపై పట్టు సాధించాలన్న ఆయన వ్యూహం మాత్రం మారలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. నాటోతో కుదిరిన ఫ్రేమ్?వర్క్ డీల్ స్వరూపంపై స్పష్టత వస్తేనే ఈ వివాదం పూర్తిగా సద్దుమణిగినట్లు భావించాలని వారు అభిప్రాయపడుతు న్నారు.

## కమలహాసన్, విజయ్ పార్టీలకు గుర్తులు కేటాయించిన ఎన్నికల సంఘం

### తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు దగ్గరపడుతున్న సమయం

### కమల్ పార్టీకి బ్యాటరీ టార్చ్ గుర్తు కేటాయింపు

### విజయ్ పార్టీకి విజిల్ గుర్తు కేటాయింపు

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే), కమల్ హాసన్ నాయకత్వంలోని 'మక్కల్ నీది మయ్యం' (ఎంఎనం) పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గుర్తులను కేటాయి ంచింది. విజయ్ పార్టీకి 'విజిల్' గుర్తు లభించగా, కమల్ పార్టీకి 'బ్యాటరీ టార్చ్' గుర్తును ఖరారు చేశారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ పార్టీ టీవీకేకు ఇది ఒక కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థులందరికీ ఒకే గుర్తు ఉండాలని పార్టీ చేసిన అభ్యర్థనను ఈసీఐ ఆమోదించింది. అవినీతి, అక్రమ పాలనపై గళం విప్పేందుకు, ప్రజలను చైతన్యపరిచేందుకు విజిల్ గుర్తు తమ విధానాలకు ప్రతీకగా నిలుస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ రాజకీయ ప్రవేశంతో ఇప్పటికే యువతలో ఉన్న ఆసక్తిని ఓట్లుగా మలుచుకోవడంలో ఈ గుర్తు కీలకం కానుంది. మరోవైపు, కమల్ హాసన్ పార్టీ ఎంఎనంకు 'బ్యాటరీ టార్చ్' గుర్తును కొనసాగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. 2021 ఎన్నికల్లో కూడా ఇదే గుర్తుతో పోటీ చేసినందున, ఓటర్లకు సులభంగా గుర్తుండేందుకు, పార్టీ గుర్తింపును కొనసాగించేందుకు తమకు పాత గుర్తునే కేటాయించాలని ఎంఎనం కోరింది. గత ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకపోయినా, టార్చ్ లైట్ గుర్తుతో తమ మద్దతును పటిష్టం చేసుకోవాలని కమల్ పార్టీ భావిస్తోంది. రెండు పార్టీలకు గుర్తులు ఖరారు కావడంతో, ఇక అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, పొత్తుల చర్చలపై దృష్టి సారించనున్నాయి. తమిళ రాజకీయాల్లో తమదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న ఈ నూతన తరం పార్టీలకు, గుర్తుల కేటాయింపు 2026 ఎన్నికల ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

# శీతాకాల సమావేశ సందర్భంగా శ్రమదానం






**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

కనగల్ మండలం దోరేపల్లి లో ఎనసస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల తోపాటు గ్రామంలోని పలు వీధుల్లో ఉన్నటువంటి కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడమే కాకుండా మురికి కాలువలో ఉన్న చెత్తా తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్క ఎల్లమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల పైన అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతను గుర్తించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా పగిడిమర్రి గ్రామంలో ఎన?స?స్ యూనిట్ సిక్స్ ఆధ్వర్యంలో వాలంటీర్లు గ్రామంలో రోడ్ల వెంట ఉన్న కంప చెట్లను తొలగించి రహదారుల వెంబడి పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనసస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఎన?స?స్ యూనిట్ సిక్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, అధ్యాపకులు కె. నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గణేష్, పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, బక్క రాజశేఖర్, గ్రామ ప్రజలు, ఎనసస్ వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు వాలంటీర్స్ ను అభినందించారు.

# యూరియా యాప్ పై అవగాహన కల్పించాలి

### - జిల్లా సహకార అధికారి పాత్యా నాయక్



**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

యూరియా యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా సహకార అధికారి పాత్యా నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ డీసీఎంఎస్ సంబంధించి జిల్లాలోని బ్రాంచీల ఏజెన్సీలకు టీఎన్జీఎస్ భవన్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని యూరియా రైతులకు అందించడంలో యాప్ ద్వారా ఏ విధంగా సేల్ చేయాలనే అంశంపై జిల్లా మేనేజర్ నాగిళ్ళ మురళి తో కలిసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్ డి సి ఎం ఎస్ బ్రాంచీలు దాదాపు 98 నల్లగొండ జిల్లాలో ఉన్నవని అన్ని బ్రాంచీలలో యాప్ ద్వారా రైతులకు అందించడంలో ముందంజలో ఉంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ తెలియజేసిన దాని ప్రకారంగా తప్పనిసరిగా ప్రతి బ్రాంచ్ లో నిత్యం స్టాకు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ బ్రాంచీల ఏజెన్సీస్ ఎఫ?ఎల్ లేని కారణంగా ఎమ్మార్పీ రేట్ అమ్మడం వలన లోడు కు పదివేల రూపాయలు నష్టపోతున్నామని వాపోయారు. ఎఫ్ ఓ ఎల్ ఫ్రీ ఆఫ్ లారీ కిరాయి పిఎసిఎస్లకు లారీకి రాయని వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు మా ఎండి సీఎం అసలు మాత్రం యూరియా పంపే ముందు లారీకి రాయి తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా మంత్రి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎఫఏలతో యూరియాను ఎన్డీసీఎంఎస్లకు సప్లైచేయాలని వివిధ బ్రాంచి లెజెన్సీలు కోరారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఎన్ డి సి ఎం ఎస్ సిబ్బంది, ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు సన్మానం

### నిడమనూరు ఎంపీడీవో కార్యాలయంలో సన్మానం

**నిడమనూరు పాత తాలూకా జనవరి22(తొలిసాక్షి)**

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లను ఎంపీడీవో ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్పంచతో సమావేశం నిర్వహించి వారిని సన్మానించారు. అధికారులతో సహకరించుకుంటూ గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని ఎంపీడీవో హిమబిందు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకితి సత్యం, నూతన సర్పంచ్ లు సంధ్యాశ్రీనివాస్, వల్లభరెడ్డి, చిన వెంకటేశ్వర్లు, సలికంటీ పద్మసత్యం, రజిత, సంధ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# రేవంత్ రెడ్డి ది అంతా డైవర్షన్ పాలిటిక్స్

- ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న సీఎం
- పగటిపూట సొంత పార్టీ నేతలు టార్గెట్....రాత్రి మోడీ, చంద్రబాబుతో చీకటి ఒప్పందాలు
- కాంగ్రెస్ స్కాంలను ఎండగట్టినందుకు హరీష్ రావు పై అక్రమ కేసులు
- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎలక్షన్స్ వస్తేనే కెసిఆర్ పై కాళేశ్వరం కేసు,కెటిఆర్ పై ఫార్ములా ఈ రేసు కేసు,హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసులు అంటూ వేధింపులు చేస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా రేవంత్ రెడ్డి తీరు మారలేదు భాష మారలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి అయిన నాటినుండి సామాన్య ప్రజలే కాదు ఆ పార్టీ నాయకులు కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు రేవంత్ రెడ్డి తీరుతో విసుగు చెందిపోయారని గుర్తు చేశారు. పగటి పూట సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేసి ఇబ్బందులు పెడుతున్న రేవంత్ రెడ్డి రాత్రి మోడీ చంద్రబాబు లతో చీకటి ఒప్పందాలు చేస్తున్నాడని రేవంత్ రెడ్డి అక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఆగడాలను, తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడా బిఆరస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉందన్నారు. ప్రజాక్షేత్రంలో అరాచక కాంగ్రెస్ పార్టీకి బిఆరస్ పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్ హరీష్ రావు చుక్కలు చూపిస్తున్నారని తెలిపారు. బొగ్గు కుంభకోణం, కాంగ్రెస్ పార్టీ స్కాంలను ఎండగట్టినందుకే హరీష్ రావుపై అక్రమ కేసు బనాయించి కక్ష్య సాధింపు చర్యలతో హరీశ్ రావుకి రాత్రికి రాత్రే నోటీసులు ఇచ్చారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టులు క్లీన్ చిట్ ఇచ్చినా సిగ్గులేని రేవంత్ రెడ్డి సర్కార్ మళ్లీ విచారణ అంటూ హరీష్ రావుని ఇబ్బందులు పెడుతుందని అన్నారు. హరీష్ రావు మాట్లాడిన విషయంలో ఏ ఒక్క మంత్రి కూడా ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ఇన్నిసార్లు నల్లగొండ జిల్లాకు వచ్చిన ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి. అధికారం, ధనం,పోలీసు యంత్రాంగంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నడుపుతుందని పంపించారు. సీనియర్ కాంగ్రెస్ మంత్రులందరి ఫోన్ లు రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని అధికారులు పై స్థాయి నుండి కిందిస్థాయి వరకు అందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలానే వ్యవహరిస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ప్రభుత్వం పీడిస్తోందని కోదాడలో దళితబిడ్డ కర్ల రాజేష్ మృతికి పోలీసులే కారకులయ్యారని అన్నారు. ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కుతుందన్నారు. రాజేష్ మృతికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నకిరేకల్ లో స్థానిక ఎమ్మెల్యే అక్రమ ఇసుక, మట్టి రవాణా యదేచ్ఛగా చేస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఈ రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీనీ పాతాళంలో కలిపి మళ్ళీ తెలంగాణలో చంద్రబాబు తెలుగుదేశం పార్టీనీ తీసుకురావడం ఖాయం అన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



### మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(నూతన జాతీయ కార్యవర్గం) ఎన్నిక

### వైస్ ప్రెసిడెంట్ గా నిడమానూరు కు చెందిన కేఎస్ఎన్ రాజు

**నిడమనూరు పాత తాలూకా, జనవరి22(తొలిసాక్షి)**

మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎంకెఎఫ్ఐ) నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ రాజు గురువారం నిడమనూరు లో తెలిపారు. జాతీయ కమిటీ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, సింగరాయకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 16 న నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులోజాతీయ అధ్యక్షుడిగా ఢిల్లీకి చెందిన ఆనంద్ సాహు,ఉపాధ్యక్షులుగా తమిళనాడుకు చెందిన మాధన్, తెలంగాణకు చెందిన కె.ఎస్.ఎన్. రాజు ,సెక్రటరీ జనరల్‌గా తెలంగాణకు చెందిన కుంభం రామ్ రెడ్డి,జాయింట్ సెక్రటరీగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వంశీ కృష్ణ,ఖజాంచీగా తెలంగాణకు చెందిన తాడెం రవి కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాకేష్, ఒడిశాకు చెందిన పూర్ణచంద్ర మోహంతి ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మోడ్రన్ కబడ్డీ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించేలా జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు, పాల్గొన్న సభ్యులు, క్రీడాభిమానులు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కే. సత్యనారాయణ రాజు పీఈటీ కె.ఎస్ఎన్ రాజుగా ప్రసిద్ధుడు. పీ ఈ టీ గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరక ముందు నిడమనూరు కబడ్డీ జట్టు సభ్యునిగా వివిధ స్థాయిల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. మిర్యాలగూడ, బకల్ వాడ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా రిటైర్ అయ్యారు. తనను జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, మోడర్న్ కబడ్డీ నీ అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కే ఎస్ ఎన్ రాజును ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి, రిటైర్డ్ పీఈవో యుగంధర్ రెడ్డి, కేవీ రామారావు అభినందించారు.



# బెస్ట్ కన్స్ట్రక్షన్ ఇంజనీర్, బిల్డర్ అవార్డులు




**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్ ఇండియా హైదరాబాద్ సెంటర్, అల్ట్రాటెక్ సిమెంట్ వారి ఆధ్వర్యంలో నల్గొండ డిస్ట్రిక్ట్ బెస్ట్ కన్స్ట్రక్షన్ ఇంజనీర్, బిల్డర్ అవార్డు లను నల్గొండ పట్టణానికి చెందిన ఇంజనీర్ షేక్ జునైద్ హష్మీ, ప్రవీణ్, సువర్ణ, బిల్డర్స్ నాంపల్లి మనోహర్ లను ఎంపిక చేయడం జరిగిందని అవార్డు గ్రహీతలు తెలిపారు. సందర్భంగా జే ఆర్ ఎస్ కన్వెన్షన్ హాల్ జూబ్లీ జూబ్లీహిల్స్ హైదరాబాద్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇంజనీర్, బిల్డర్స్ కి అవార్డు ల ను వారికి అందజేసి సన్మానించారు. సన్మానించిన వారిలో అల్ట్రాటెక్ కంపెనీ పదినిధులు సూర్య ప్రకాష్, ముఖ్యఅతిథి వైస్ ప్రెసిడెంట్ కె రాజకుమార్, జనరల్ సెక్రటరీ ఏ కాశీరాం, చైర్మన్ భీమ్ రావు జలిగం, ఎస్ మహేందర్ రెడ్డి, చక్రవర్తి, డి ఎస్ జయప్రకాష్, రుద్ర అమృత బాబు, నందిక శ్రీనివాసరావు లు ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.

# పొన్నారంలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలు

మండలంలోని పొన్నారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం కప్ 2026 క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, ఆదిల్ పేట గ్రామ సర్పంచ్ నెండుగురి పున్నం, వెంకటపూర్ గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్, మామిడి గట్టు గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య లు ముఖ్య అతిథులు హాజరై, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఫెల్ రెడ్డి తో కలిసి పోటీలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి శ్రీనివాస్, పిఈటి రమేష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4
హైదరాబాద్
శుక్రవారం,
23 జనవరి 2026

తొలిసాక్షి
DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి

# సత్కారం పేరుతో వసూళ్లు..!

- కమీషనర్ మెప్పు కోసం కొందరు ఉద్యోగుల తెగ ఆరాటం
- వసూల్ చేసిన డబ్బులను వెనకేసున్న వైనం
- విందు భోజనం లోను కొందరు సిబ్బంది పట్ల చిన్నచూపు

**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమీషనర్ల బదిలీలలో భాగంగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను హుజూరాబాద్ మున్సిపాలిటీ కి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇదే అదనుగా భావించిన కొందరు ఉద్యోగులు సత్కారం పేరిట ఇంటా, బయట అక్రమ వసూళ్ల కు పాల్పడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. చేతి వాటానికి అలవాటుపడిన సదరు ఉద్యోగులు...వసూలు చేసిన డబ్బులలో కూడా కొంత మొత్తాన్ని నొక్కినట్లు ప్రచారం జరగడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సన్మానం కోసం మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడు నాలుగు విభాగాలకు చెందిన కీలక ఉద్యోగులు కమీషనర్ కు, సన్మానం, విందు భోజనాలు వడ్డించాలని చెప్పి కార్యాలయ ఉద్యోగుల తో పాటు ముఖ్యమైన కాంట్రాక్టర్ల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారానే ప్రచారం జరుగుతుంది. కార్యాలయ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, కొన్ని దుకాణదారుల నుంచి వసూలు చేసిన డబ్బులను కొంత సన్మానం కోసం ఇచ్చి మిగతా డబ్బులను సదరు ఉద్యోగులు వెనకేసుకున్నారనే గుస గుసలు వినిపిస్తున్నాయి. బదిలీ పై వెళ్లే ఉద్యోగులకు సన్మానం చేయాలనే ఉద్దేశం మంచిదే. కానీ సన్మానం పేరుతో అక్రమ వసూళ్లు చేయడం, వసూలు చేసిన డబ్బులలో కొంత డబ్బును నొక్కడమేంటని ఇతర ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆర్థిక పరమైన విభాగాలకు చెందిన వారికి ఒక చోట, సాధారణ ఉద్యోగులకు మరో చోట భోజనాలు ఏర్పాటు చేయడం పై కూడా తీవ్ర విమర్శలకు దారి తీసింది. మరి కొంత మంది ఉద్యోగులకు భోజనాలు పెడుతున్నారనే కనీస సమాచారం లేకపోవడంతో వారు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లారు. అంటే కమీషనర్ తో ఆర్థికంగా సాయం పొందిన వారి నుంచే వసూళ్లు చేయడం.. వారికే స్పెషల్ విందు భోజనాలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బదిలీ పై వెళు న్న కమీషనర్ ఎన్నికలు పూర్తి అవగానే మళ్ళీ ఇక్కడికే వస్తడానే ప్రచారం తో ఆయన మెప్పు కోసం కొందరు తెగ ఆరాటపడినట్లు సమాచారం. కీలక ఉద్యోగులు వ్యవహరించిన తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.

# ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

**- జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**







**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం కావడం జరుగుతుందని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు డిమాండ్లను ప్రభుత్వం పురస్కరించాలని తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్య అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ఆర్టిజన్ ఉద్యోగులకు ఏ పి ఎస్ ఈ బి రూల్స్ అమలుచేయాలన్నారు. 04 డిసెంబర్ 2016 కి ముందు అన్ని అరహతాలు ఉండి ఆర్టిజన్ గా గుర్తించని కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలన్నారు. ఎన్ పి డి సి ఎల్ పరిధిలో అన్ మ్యాన్ వర్కర్స్ ను ఆర్టిజన్ గా గుర్తించి పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు ఇస్తూ 30 రోజుల పని విధానాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జే.ఏ.సీ చైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి, కన్వీనర్లు ఎస్. సాయిలు, కో-చైర్మన్ ఎస్. శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ చింత ఎల్లయ్య, ట్రెజరర్ ప్రశాంత్, ఎస్పీడీసీల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్, ఎన్ పీడీసీల్ కంపెనీ చైర్మన్ సికిందర్, టీజీస్పడీసీల్ జాయింట్ సెక్రటరి బొక్క పందరి రెడ్డీ, ఆర్గనైజేంగ్ సెక్రటరీ ఎలిమినేటి సంజీవ రెడ్డీ, హతి రామ్ నాయక్ హాజరై ప్రసంగించారు. కార్మికులందరి సమక్షంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# నేడు వసంత పంచమి





## చిన్నారులకు అక్షరాభ్యాసము కొరకు మంచి రోజు

**నిడమనూరు పాత తాలూకా, జనవరి22 (తొలిసాక్షి)**

సకల కళలకు, విద్యకు అధిదేవత శ్రీ సరస్వతీ దేవి. వివిధ పురాణాల్లో సరస్వతీ దేవి ఆవిర్భావం గురించి విహిద కథనాలు కనిపిస్తాయి. గాయత్రి ఉపాసనలో కూడా సరస్వతీ దేవి ప్రస్తావన కనపడుతుంది. " సరస్వతీ నమస్తుభ్యం వారిదే కామ రూపిణీ, విద్యారంభం కరిశ్యామి..." అక్షరా బ్యాసం ప్రారంభిస్తారు. అగ్ని కార్యక్రమాలలో సైతం సరస్వతీ దేవి ప్రార్థన కనిపిస్తుంది. సరస్వతీ దేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముపార్జన సందర్భాల్లో, దేవతా పూజ విధానాల్లో కనిపిస్తుంది. ఎవరైనా సరే, హితులు, సన్నిహితులు, బంధువులు, తమకు, పుత్రులకు పాండిత్యం లభించాలన్న, కోరిన కోర్కెలు తీరాలన్న, ఉన్నత విద్య ప్రాప్తి, ఉన్నత ఉద్యోగం, పదోన్నతి లభించలన్నా వసంత పంచమి(శ్రీ పంచమి) ఉదయమే స్నానాధి కార్యక్రమాలు ముగించుకుని, గణపతి పూజించి, కలశంలో దేవిని ఆవాహన చేయాలి. సరస్వతీ దేవికి తెలుపు రంగు ప్రీతి కారం కనుమ, ఆమె చిత్ర పటం లేదా ప్రతిమకు తెల్లని పూలు, తెలుపు పట్టు వస్త్రంతో అలంకరించి, పెరుగు, వెన్న, వారి పేలాలు, తెల్ల నువ్వులతో చేసిన లడ్డు, చెరుకు రసం, బెల్లం, తేనె, పాలకోవ, చక్కెర, కొబ్బరికాయ, రేగుపండ్లు మొదలైన వాటిని నివేదిస్తే సరస్వతీ దేవి ప్రసన్ను రాలై కోరికలు తీరుస్తుందని శాస్త్రోక్తి. లేదా పేద విద్యార్థులను చదివించడం, పేదలకు దానం చేయడం వల్ల కూడా ఆమెను ప్రసన్న రాలిని చేసుకోవచ్చు. ఈ ఆధునిక యుగంలో సమస్యానికి మూలకారణం విద్య. చక్కటి విద్య కారణంగానే పిల్లలు సభ్యమానవులై మంచి జీవితాన్ని గడప గలుగుతారు. భాషాజ్ఞానం, వాక్ పటుత్వం, వాక్చాతుర్యం ద్వారానే ఇతరులపై మంచి ముద్ర వేయగలుగుతారు. పవిత్రంగా, మనస్ఫూర్తిగా, నిర్మలమైన మనస్సుతో అమ్మను ఆరాధిస్తే చాలు, చదువుల తల్లి ప్రసన్నురాలై విద్యను ప్రసాదిస్తుంది. అందుకే ఈ వసంత పంచమి లేదా శ్రీ పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసము చేయిస్తుంటారు.



# ప్రజా సమస్యలు సమాన దృష్టితో పురస్కరించాలి



**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజల సమస్యలన్నీ సమాన దృష్టితో చేయాలని బిజెపి నాయకులు గురువారం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ నగరములో పక్షపాతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నవి ప్రతి పక్ష పార్టీల డివిజనులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. పట్టణంలో ఉన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నాగం వర్షిత్ రెడ్డి,బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఉదయ్ ప్రతాప్, గోలి మధుసూదన్ రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి,నూకల వెంకట్ నారాయణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ నాగరాజు,గుర్రం వెంకన్న, దాసరి సాయి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పోతెపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మండల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పక్కీరు మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం,పాశం శ్రీనివాస్ రెడ్డి, కాలం విజయేందర్ రెడ్డి, మహిళమోర్చా నాయకురాండ్లు నేవార్సు నీరజ,కూతురు విజయలక్ష్మీ, రావెళ్ల కాశమ్మ, లక్ష్మి ప్రసన్న, తార, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

**నల్లగొండ, జనవరి 22(తొలిసాక్షి):**

నల్లగొండ పట్టణ అభివృద్ధికి కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ చేసిన సేవలు అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ రమేష్ గౌడ్ లు అన్నారు. మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళుతున్న సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని సాల్వలతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధి తో పాటు నల్గొండ కార్పొరేషన్ చేయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లతోపాటు ఈఈ రాములు, అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ రెవెన్యూ అధికారి శివరామిరెడ్డి, వీరితో పాటు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని సన్మానించారు.



# భోజ్‌శాలపై సుప్రీం కీలక ఆదేశాలు

## ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి

**భోపాల్,**

మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది.